క్లుప్తంగా

నేడు ఫాదర్స్‌డే వేడుకలు

చిక్కడపల్లి: హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో ఫాదర్స్‌డే వేడుకలు ఆదివారం ఉదయం ఇందిరాపార్క్‌లో జరుగుతాయని పద్మాకమలాకర్ తెలిపారు.

నేడు కుసుమ అర్చన ధర్మన కళాపీఠం ఆవిర్భావం..

తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న కళాపీఠం ఆవిర్భావ సభ ఆదివారం త్యాగరాయగానసభలో జరుగుతుందని అధ్యక్షులు బడేసాబ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య కొలకలూరి ఇనాక్ కవయిత్రి రాధా, కుసుమ, రచయిత నాళేశ్వరం శంకరం పాల్గొనున్నట్లు సమాచారం.

సాంబేష్‌రావుకు ఐఏటీసీ అవార్డు



ముషీరాబాద్: భారత్, ఆఫ్రికాల మధ్య వాణిజ్యం, పరిశ్రమ స్థాపనకు కృషిచేసిన ముషీరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి సాంబేష్‌రావుకు ఐఏటీసీ (ఇండియా ఐకోవాస్ ట్రేడ్ కౌన్సిల్) అవార్డును అందజేశారు. శనివారం ముషీరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. న్యూఢిల్లీలోని దేశ్‌ముఖ్ ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నందుకు గానూ.. తనకు ఈ అవార్డును ప్రదానం చేశారన్నారు. భారత్‌లో మరిన్ని పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

సివిల్స్ అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ మెంటార్‌షిప్

చిక్కడపల్లి: యూపీఎస్సీ 2023లో నిర్వహించే సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత హాస్టల్ వసతి 90 రోజుల పాటు మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కేపీసార్ యూపీఎస్సీ యూనివర్స్ చైర్మన్ కృష్ణప్రదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో టెస్ట్ సిరీస్, మెంటార్‌షిప్‌తో పాటు లైబ్రరీ, స్పోర్ట్స్, జిమ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. 2023 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత రిజిస్ట్రేషన్, వివరాలకు 9392957733 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యార్థినుల మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

కాచిగూడ: బాసరలో రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయంలో బాలికల వరుస మరణాలపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో ఇద్దరు బాలికలు మృతిచెందడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురౌతున్నారని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తప్పు చేసిన విద్యార్థులను కౌన్సిలింగ్ పేరిట అవమానించడం వల్లే ఓ బాలిక ఆత్మహత్య చేసుకుందన్నారు. మరో బాలికది మరణమా.. ఆత్మహత్యా.. ప్రమాదమా.. ! అనేది తేలాల్సి ఉందన్నారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు బీసీ విద్యార్థుల నిరాహార దీక్ష

కాచిగూడ: తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం ఉదయం 10 గంటలకు విద్యానగర్‌లోని బీసీ భవన్ వద్ద బీసీ విద్యార్థులతో నిరహార దీక్ష చేపడుతున్నట్లు సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామక్రిష్ణ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

PUBLIC NOTICE

It is hereby informed all the public that, my client namely Renukunta Arvind Kumar S/o. Renukunta Anjaneyulu R/o. 18-7-658/56/1, Ayodhya Nagar, Gowlipura, Hyderabad, T.S., entered into an Agreement of Sale on 10-06-2023 with Tadem Krishna S/o. Late T. Narasimulu R/o. H.No. 2-2-645/3/3/103, Ayyappa Swamy Temple, Srinivasnagar Colony, Amberpet, Hyderabad, T.S, of H.No. 18-7-658/32/B, (on Plot No.32/B), an extent of 100 Sq. Yards, situated at Ayodhya Nagar Colony, Uppuguda, Hyderabad, T.S., and bounded by: North:: 30-Wide Road, South:: Neighbour's House on Plot No. 56, East: Neighbour's House, West:: 30 Neighbour's House on Plot No. 32/A.

If any body is having any objections/ claim /Interest/dispute for the above Intended sale transaction, he/she/ they may contact the undersigned with the documentary proof substantiating his/her/ their objections/claims/ details of disputes with in (10) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above said owner as if there are no third party claims/objections/disputes in respect of above schedule property and there after no claims/objections/disputes will be entertained.

Sd/- M/s. J. RAJESWAR, Advocate,
H.No. 20-112/A, ROAD NO.4, SHARADA NAGAR, RANGA REDDY
DISTRICT AT:: HYDERABAD, PIN: 500060
Cell No. 9346468920
Place: Hyderabad.
Dated: 17-06-2023

ఘనంగా గిరిజన దినోత్సవం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు రిజర్వేషన్లలో పదిశాతం పెంచామన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని లంబాడి తండాలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను కూడా గిరిజనులకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కళ్యాణ్‌నాయక్ తదితరులున్నారు.

రాంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుందరయ్య పార్కు వద్ద ఘనంగా గిరిజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ గిరిజనుల ఆరాధ్య దైవాలైన సంతు సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, గిరిజన విభాగం అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, రఫీ అహ్మద్, వెంకటకృష్ణారావు (బబ్లూ), హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, నాగభూషణం, ముదిగొండ మురళీ, ప్రవీణ్‌ముదిరాజ్, మున్నానాయక్, దేవేందర్‌నాయక్, కూరగాయల శ్రీను, తులసి, మంజుల తదితరులున్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మౌలిక వసతుల కల్పనకు కృషి

అంబర్‌పేట: ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శనివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో రూ.8.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. గోల్నాక డివిజన్ దుర్గానగర్‌లో రూ.29 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయాల నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకుంటున్నామన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ దూసరిలావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి



ముషీరాబాద్ సీఐ జహంగీర్‌యాదవ్, ముఠా జైసింహ తదితరులు

ముషీరాబాద్: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ సీఐ జహంగీర్‌యాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్‌లోని గౌరీశంకర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్‌చారి ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐ జహంగీర్ యాదవ్, బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహలు గౌరీశంకర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా భావంతో పని చేసినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బల్లా ప్రశాంత్, లక్ష్మణ్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్‌ప్రసాద్, ఆకుల అరుణ్‌కుమార్, మహిళా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శోభ, మేరి తదితరులున్నారు.

ఈశాన్య రాష్ట్రాల్లో జరిగే దాడులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ ట్రైబల్‌ఫోరం ఆధ్వర్యంలో నిరసన



ఇందిరాపార్కు వద్ద నిరసనలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు

కవాడిగూడ: మణిపూర్, నాగాలాండ్, అస్సాం, మిజోరాం ప్రాంతాల్లో క్రైస్తవులపై దాడులు, చర్చిలపై జరుగుతున్న విధ్వంసఖాండను ఆపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉసను ట్రైబల్‌ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ వద్ద ఆయా రాష్ట్రాల ప్రజల శాంతియుతంగా నిరసన, మౌన దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ హాజరై మాట్లాడారు. 'ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఒక జాతి వారు చర్చిలను ధ్వంసం చేయడంతో పాటు క్రైస్తవులపై దాడులు, హింసాత్మకంగా వ్యవహరించి చంపుతున్నారన్నారు.' కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ ప్రాంతాలను పర్యటించినా.. అక్కడ జరుగుతున్న ఫైరింగ్‌ను నిషేధించక పోవడం దారుణమన్నారు.

- ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో 92 మంది చనిపోయారని ఇంత జరుగుతున్నా కేంద్రం పరిస్థితిని అదుపు చేయకపోవడం సరికాదన్నారు. దాడుల్లో భయపడుతున్న బాధితులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఉసను ట్రైబల్ ఫోరం ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతి చెందిన వారికి నివాళులర్పించారు.

అన్నదానం

చిక్కడపల్లి: పేదలకు అన్నదానం చేయడం ఉత్తమమైందని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం సింగారపు రమేష్‌గుప్తా అన్నారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం వివేక్‌నగర్‌లో ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని పేర్కొన్నారు. నరసింహారావు, సురేందర్‌గుప్తా, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, ప్రాజెక్ట్ చైర్మన్ రవీందర్, బాల కుమార్, శ్రీనివాస్, బాలచందర్, శ్రీనివాస్, కేవీవీ ప్రసాద్, రవిశంకర్, సీహెచ్. శ్రీనివాస్ తదితరులున్నారు.

కృష్ణమూర్తికి సత్కారం



సత్కరిస్తున్న దైవజ్ఞశర్మ, బాపిరాజు

చిక్కడపల్లి: బాపిరాజు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 'పల్లవించివా నా గొంతులో' శీర్షికన సినీ సంగీత విభావరి అలరించింది. సంస్థ అధ్యక్షుడు, గాయకుడు కె.బాపిరాజు పర్యవేక్షణలో విభావరి నిర్వహించగా కృష్ణమూర్తికి ఆత్మీయ సత్కారం చేశారు. రామలక్ష్మి, శశిరేఖ, నాగేందర్, శ్రీనివాస్‌నాయుడు, మల్లికార్జున్, వెంకటేశ్వర్‌రావు, వేణుగోపాలచారి, జగదీష్, శంకరయ్య, అంజయ్యగుప్తా, మారుతిరామ్ తదితరులున్నారు.

దళితుల సంక్షేమానికి పెద్దపీట

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లి దళితులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు అన్నారు. శనివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు దళితుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి క్రాంతి కిరణ్, అంబేద్కర్, రాహుల్ చంద్ర, శీర్‌సాగర్, జీవన్ ప్రసాద్, రాజేందర్, మధు, రాజేశ్వర్‌రావు, నాగేష్, నరేందర్, క్రాంతికుమార్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న గౌతంరావు

శ్రీనివాస కల్యాణం నృత్యరూపక దృశ్య కావ్యం



తరంగిణి శిష్యబృందంతో ఏలేశ్వరపు చలపతి శాస్త్రి

చిక్కడపల్లి: దక్షిణ భారత వాగ్గేయకారుడు అన్నమాచార్య కీర్తనల్లో ప్రముఖ నాట్యగురువు తరంగిణి తన శిష్యబృందంతో శ్రీనివాస కల్యాణం నృత్య రూపకం కూచిపూడి నృత్యశైలిలో దృశ్య కావ్యంగా ప్రదర్శించారు. శనివారం త్యాగరాయగానసభ ప్రధాన వేదికపై నటరాజ నృత్య సమితి తృతీయ వార్షికోత్సవం నృత్యభరితంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ నాట్యగురువు డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రి పాల్గొని మాట్లాడుతూ.. తరంగిణి శిక్షణలో శిష్యులు పరిణతి నర్తనం కూచిపూడి నృత్య ప్రభావాన్ని చాటారన్నారు. పోలీస్ ఉన్నతాధికారి రామదాసు తేజావత్, సంస్థ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి



జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ శనివారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ దంపతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభిస్తారని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గాంధీనగర్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని ప్రజల విజ్ఞప్తి మేరకు జవహర్‌నగర్ సామాజిక భవనం నుంచి బాపూనగర్‌లో ఏర్పాటు చేయడంపై ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు వినయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మిస్టర్ మోస్ట్ చార్మింగ్ టీన్' టైటిల్ విజేతగా దేవాన్ష్

కాచిగూడ: బల్గేరియా దేశంలోని సోఫియా నగరంలో ఇటీవల జరిగిన 'గ్రాండ్-సీ మిస్టర్ అండ్ మిస్, గ్రాండ్-సీ మిస్టర్ టీన్, మిస్ టీన్' పోటీలల్లో హైదరాబాద్, బర్కత్‌పురకు చెందిన యువకుడు దేవాన్ష్ విత్లానీ 'మిస్టర్ టీన్ ఆసియా', 'మిస్టర్ మోస్ట్ చార్మింగ్ టీన్', మరియదు 'మిస్టర్ టీన్ వరల్డ్ 2వ రన్నరప్' టైటిళ్లను గెలుచుకున్నాడు. టీన్స్ ఆఫ్ ఇండియాయకు ప్రాతినిధ్యం వహించిన దేవాన్ష్ విత్లానీ బహుముఖ ప్రజ్ఞాశాలిగా తన అసాధారణ ప్రతిభ కనబరచి ఈ పోటీలలో అనేక రౌండ్లు దాటి ఈ టైటిళ్లను సగర్వంగా గెలుచుకొని దేశాన్ని గర్వించేలా చేసి, అంతర్జాతీయ ప్రశంసలు పొందిన ప్రతిభావంతులైన కళాకారుడిగా నిరూపించుకున్నాడు. ఈ సందర్భంగా దేవాన్ష్ విత్లానీ మాట్లాడుతూ.. 'కళ ఒక జీవన విధానం' అని సంగీతానికి కళల ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

నాలా పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వర్షాకాలం మొదలైనందున నాలా పనులను త్వరగా పూర్తి చేయాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాతిరి పార్థసారధి సగర కోరారు. శనివారం స్థానిక బీజేపీ నాయకులు కాలకోట అరుణ్‌కుమార్, జైపాల్‌రెడ్డి, స్థానిక ప్రజలతో కలిసి బృందావన్ కాలనీ, సంజయ్‌నగర్, శ్రీరామ్‌నగర్, కమాన్ గల్లీ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లకుంట మార్కెట్ రోడ్డులో చేపట్టిన నాలా పనులు నత్తనడకన సాగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలన్నారు. నాలా పనులతో రోడ్డు తవ్వడంతో డ్రైనేజీ వ్యవస్థతో పాటు తాగునీటి పైప్‌లైన్‌లు దెబ్బతింటున్నాయన్నారు. దీంతో ఇళ్లలోకి వచ్చే నీరు రావడం లేదన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ప్రెషర్‌తో రావడంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా నాలా పనులపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేణు, బాబు, సతీష్, కేశవ్ తదితరులున్నారు.



పనులను పరిశీలిస్తున్న బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాతిరి పార్థసారధి

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ముషీరాబాద్: ప్రజాస్వామ్య పరిరక్షణకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ అన్నారు. శనివారం ముషీరాబాద్ డివిజన్‌లోని వైఎస్ఆర్ పార్కు కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఠా జైసింహ ఓటులేని వ్యక్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో అర్హులు తప్పనిసరిగా ఓటు వేసేలా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్‌ప్రసాద్, ఆకుల అరుణ్‌కుమార్, నాయకులు లింగాల శ్రీకాంత్‌గౌడ్, ప్రేమలతరెడ్డి, సుకన్య, ప్రమీల, అండాలు, వినోద్, నిరంజన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'ఉపా' రాజద్రోహం కేసులను ఎత్తివేయాలని నిరసన

చిక్కడపల్లి: ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన ఉపా రాజద్రోహం కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో నిరసన తెలిపారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభులు వేములపల్లి వెంకటరామయ్య, జేవీ చలపతిరావు మాట్లాడుతూ.. రాజద్రోహం, ఉపా చట్టాలను నేటికి కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ హక్కుల ఉద్యమంలో పనిచేస్తున్నారని ప్రజల వైపు ఉండి మాట్లాడటం ప్రశ్నించడం తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసులను బనాయించిందని ఆరోపించారు. ప్రజా ఉద్యమాల్లో పౌర ప్రజాస్వామ్య హక్కుల కోసం పని చేస్తున్న 152 మందిని ఈ కేసుల్లో ఇరికించడం శోచనీయమన్నారు. అక్రమ అరెస్టులు జైలులో ప్రజా ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించలేదన్నారు. వెంటనే ఈ కేసును ఎత్తివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

కవాడిగూడ: రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.డి.సాయికృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ముఖ్య అతిథిగా హాజరై ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎస్‌డీ సాయికృష్ణ, నాయకులు వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్‌గౌడ్, రాంచందర్, రాజేష్, ప్రభాకర్, రాజు, మధు, విఠల్, దుర్గాప్రసాద్, శ్రీహరి, జమాలుద్దీన్, సంతోష్, బాలకృష్ణ, రాజు, ఉమేష్, రఫీయుద్దీన్, మహేష్ పాల్గొన్నారు.

రసాభాసగా బీసీబంధు రౌండ్ టేబుల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దాసు సురేష్

కాచిగూడ: అఖిల భారత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలీ భవన్‌లో జరిగిన బీసీ బంధు, భవిష్యత్తు కార్యచరణపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం రసాభాసగా మారింది. సమావేశం జరుగుతుండగా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ చేనేత ఆత్మహత్య బాధిత కార్మిక వితంతు మహిళలతో కలిసి సమావేశానికి హాజరై పద్మశాలీ నేతలను నిలదీశారు. బాధిత మహిళలు తమ ఆవేదనను తెలియజేయడానికి సమావేశంలో అవకాశం ఇవ్వలేదని వాగ్వివాదానికి దిగడంతో అక్కడ కొంత గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో సమావేశం కొంతసేపు వాయిదా పడింది. పోలీసులు, వేదికపైన ఉన్న నాయకులు జోక్యం చేసుకుని సురేష్‌తో పాటు బాధిత మహిళలకు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

- 9 ఏళ్లలో 400 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోకపోగా.. వారిని పరామర్శించని నేతలు బీసీబంధు పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారని ఆరోపించారు.
- పద్మశాలీ సంఘం నేతలు కొంతమంది పాలకులకు తొత్తులుగా మారి వారి స్వార్థ ప్రయోజనాలకు పద్మశాలీలను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రెండు వారాల వ్యవధిలో 400 మంది ఆత్మహత్య బాధిత చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

పూర్ణిమకు సత్కారం

చిక్కడపల్లి: ప్రముఖ దర్శకుడు తెలుగు తెరకు అందించిన రత్నాలు ప్రదీప్ పూర్ణిమ అని వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత వంశీ రామరాజు ప్రశంసించారు. శారద మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో శనివారం రాత్రి తెలుగు, హిందీ సినీగీతాల విభావరి జరిగింది. ఈ సందర్భంగా నటుడు ప్రదీప్, నటి పూర్ణిమలను సత్కరించారు.